# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.22-12-2018.**

## ఎటువంటి అనుమతి లేకుండా ఎరువులు మరియు మందులను తయారు చేస్తున్న ముఠాను గుట్టు రట్టు చేసి దానిని నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను అధుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీస్

***సుమారు వారి వద్దనుండి రూ.15 లక్షల విలువైన ఎరువులు మరియు మందులను రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్సు సిబ్బంది***

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై విజయవాడ కమీషనర్స్ టాస్క్‌ఫోర్సు వారు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి, కబేళా ఇండస్ట్రీ ఏరియా, రామరాజ్య నగర్, 4వ లైనులో రెండు అంతస్థుల భవనంలోని క్రింద పోర్షన్‌ను అద్దెకు తీసుకుని ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ మార్గంలో వివిద రకాల రసాయనాలను కలిపి వ్యవసాయానికి, కూరగాయలు మరియు వివిద రకాల పంటలకు సంబందిచిన రసాయనికి ఎరువులు మరియు మందులను తయారు చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్సు పోలీసు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బందితో కలసి దాడిచేసి దానికి సంబందిచిన యజమానిని మరియు గుమస్తాను ది.22.12.2018న అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి సుమారు ***రూ.15 లక్షల విలువైన ఎరువులు మరియు మందులను రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...ప్రకాశం జిల్లా, ఒంగోలుకు చెందిన తాడికొండ శ్రీనివాసరావు(45) గతంలో అగ్రికల్చర్ మ్యాట్రిక్స్, హైదరాబద్ కెమికల్స్‌లలో మార్కెటింగ్‌గా పనిచేసి మానివేసి ప్రస్తుతం విజయవాడ వచ్చి హైదరాబద్ నుండి ఎరువులను ఇక్కడకు తీసుకుని వచ్చి విజయవాడ పరిసర ప్రాంత షాపులకు అమ్మడం జరిగింది. ఈ క్రమంలో తనకు అంత లాబసాటీగా లేకపోవడంతో తేలికగా అధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గత 3 సంవత్సరాలు నుండి **నున్న ప్రాంతంలో ఒక ఇంటిని అద్దెకు** తీసుకుని తనకు మార్కెటింగ్ ద్వారా ఉన్న అనుభవంతో సొంతంగా ఎటువంటి గవర్నమెంట్ నుండి గాని, వ్యవసాయ శాఖ వారి నుండి గాని, మున్సిఫల్ అధికారుల నుండి గాని, లీగల్ మెట్రాలజీ అధికారుల నుండి గాని అనుమతి లేకుండా గుమాస్తాగా కొడి శ్రీనివాస్(40) సహకారంతో ఎరువులు మరియు మందులను తయారు చేసి వాటికి 1) అమృత్, 2) మార్వెల్, 3) త్రిసూల్, 4) గ్రోబెస్ట్, 5) సూప్రీమ్ గోల్డ్, 6) తీన్ మార్, 7) లియోజిమ్, 8) టెజిమ్, 9) డాలర్ అను వివిధ రాకాల పేర్లను పెట్టి తయారు చేసిన రసాయినికి ఎరువులను మరియు మందులను ఒకేరకమైన మందును అన్ని ప్యాకెట్‌లలో మరియు ప్లాస్టిక్ డబ్బాలలో ప్యాక్ చేసి అధిక రేటు కల్గిన యమ్.ఆర్.పి రేట్లు ముద్రించిన స్టిక్కర్లను అంటించి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, కృష్ణ, గుంటూరు, కర్నూలు, అనంతపురం, ప్రకాశం జిల్లాలో మరియు తెలంగాణా రాష్ట్రాలలోని వరంగల్, కరీంనగర్ జిల్లాలో ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపి విక్రయిస్తూ, వీరు గవర్నమెంట్‌కు ఎటువంటి జి.ఎస్.టి చెల్లించకుండ అధిక మొత్తంలో లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం వీరు **నున్న** నుండి మకాంను మార్చి భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కబేళా ఇండస్ట్రీ ఏరియా, రామరాజ్య నగర్, 4వ లైనులో రెండు అంతస్థుల భవనంలో క్రింద పోర్షన్‌ను అద్దెకు తీసుకుని ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ మార్గంలో వివిద రకాల రసాయనాలను కలిపి వ్యవసాయానికి, కూరగాయలు మరియు వివిద రకాల పంటలకు సంబందిచిన రసాయనికి ఎరువులు మరియు మందులను తయారు చేస్తున్న వీరిద్దరిని అదుపులోకి తీసుకుని వారిని సంబందిత భవానీపుం పోలీస్‌స్టేషన్‌లో ***రూ.15 లక్షల విలువైన రసాయనిక ఎరువులు మరియు మందులను, రెండు సెల్‌ఫోన్‌లను*** అప్పగించడం జరిగింది.

ఇటువంటి వాటిని వాడటం వలన వ్యవసాయ రైతులకు, కూరగాయల రైతులకు వివిధ రకాల వ్యవసాయ పొలాలపై వాడటం వలన ప్రజల ఆరోగ్యానికి హానికల్గించడమే కాకుండా వాటి వలన పంట భూములలో సారం తగ్గిపోయే అవకాశం ఉన్నది. పట్టుకున్న రసాయినిక ఎరువులు మరియు మందులను శాంపిల్స్‌ను వ్యవసాయ శాఖ అధికారులకు పంపడం జరిగింది.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, “చేరువ” నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

--xx--